# పెన్నా దొరికింది!

మేడమీద గదిలో కూర్చొని "గదిలో శవం!" డిటెక్టివ్ నవల సీరియస్‌గా చదువుతున్నాడు దాసు. కథ మాంఛి పట్టులో వుంది. అంటే ఇక డిటెక్టివ్ హంతకుణ్ణి పట్టుకోబోతున్నాడన్నమాట! కనుబొమలు పైకెత్తి, శరీరమంతా ఉప్పొంగిపోతుంటే, ఒక్కొక్క వాక్యాన్నీ నమిలి, మ్రింగి జీర్ణం చేసుకుంటూ చదువుతున్నాడు దాసు. కానీ ఇంతలో డిటెక్టివే కథలో హంతకుడి చేతిలో చిక్కాడేమో. కోపంతో కొరివిలా మారింది దాసు మొహం. ఆ కోపరసంలో మునిగితేలుతున్న దాసు చెవికి "దాసూ! దాసూ!" అంటూ కిందనుంచి కేక వినబడ్డది. ఇష్టం లేకపోయినా గదిలో శవాన్ని పక్కనబెట్టి కిందికి దిగి వచ్చాడు దాసు.

"అబ్బ ఎన్ని కేకలేసినా కదిలి రావేమిట్రా దాసూ?" రామం కాస్త కోపంగా అన్నాడు.

"ఎన్ని కేక లేశావేమిట్రా?" ఆశ్చర్యంగా అడిగాడు దాసు.

"ఓ...అరగంట కావొస్తోంది. అప్పట్నుంచీ దాసూ దాసూ అంటూ ఇక్కడ నిల్చొని తన్నుకుంటున్నా..."అల వైకుంఠపురంబులో నగరిలో" అన్నట్టుగా ఎక్కణ్ణుంచో నెమ్మదిగా సుందరవిగ్రహం సాక్షాత్కరించింది ఇప్పటికైనా" వచ్చి చాలా సేపయిందేమో చిరుబురు లాడుతున్నాడు రామం.

"వినపళ్ళేదు లేరా రామం. రా! అలా మేడమీదికెళ్దాం!"

"ఊహూ! నా పార్కరు పెన్ను తీసికెడదామని వచ్చాను ... బోలెడన్ని లెక్కలు వర్కు చేసుకోవాలి."

"నా దగ్గరెక్కడుంది! పొద్దున అప్పుడే ఇచ్చేస్తినే మేడమీద!" దాసు ఆశ్చర్యంగా అన్నాడు.

## పవని నిర్మలప్రభావతి

"ఇచ్చావా? అయితే ఎలాపోయింది చెప్మా!?" రామం ఆలోచన్లో పడ్డాడు.

"ఏమిటి పోయిందా?" దాసు ఘట్టిగా అన్నాడు కళ్లు పెద్దవిచేస్తూ.

"ఆ! పోయిందిరా! లేకపోతే గోపాలం ఏమన్నా తీసుకెళ్ళాడేమో!" రామం సందేహాన్ని వెలిబుచ్చాడు.

"గోపాలం వచ్చాడా మీ ఇంటికి— అరి! సిగ్గులేని గాడిదా! వారం రోజుల్నుంచీ మనతో మాట్లాడకనే పోయేనే! మళ్లీ ఎందుకు పలకావ్ వాడితో?" దాసు కోపంగా అన్నాడు.

"నే పలకలేదురా వాడే వచ్చాడు మా ఇంటికి. వచ్చాడా? నేరుగా మేడమీదికి వచ్చేశాడు...అన్నట్టు నువ్వు పెన్ ఇచ్చి పోయినావురా..." రామం జ్ఞాపకం చేసుకుంటూ అన్నాడు. "అవును నే నప్పుడే ఇచ్చేశాను."

నేను పెన్ను రాసుకుంటున్నానా...? వచ్చి పక్కన కూచుని "ఈ పెన్ ఎప్పుడు కొన్నావురా?" అన్నాడు. చెప్పాను. ఈ లోపల మా చెల్లాయి కేకేసింది ఇప్పుడే వస్తానని కిందికిదిగి వెళ్లేను. కాస్సేపటికి మేడమీదికివచ్చి వాడితో మాట్లాడాను. తర్వాత తొందరగానే "వెళ్ళొస్తానని" వెళ్లిపోయాడు గోపాలం. అప్పుడు జ్ఞాపకం లేదురా పెన్నుమాట...ఓ గంటయిన తర్వాత చూద్దునుగదా పేనా లేదు. నీ దగ్గరేమైనా వుందేమోనని వచ్చాను చూడు" రామం గుక్క తిప్పుకున్నాడు.

దాసు మాంచి ఆలోచన్లో పడ్డాడు. తప్పకుండా ఆ పేనా గోపాలం కాజేసుంటాడని అతని దృఢ నమ్మకం.

దాసు మొహంవేపు చూస్తూ రామం అన్నాడు "ఏమిట్రా దాసూ! అలా ఆలోచిస్తున్నావ్?"

"వాడే నీ పెన్ను దొంగిలించుంటాడురా!" దాసు దృఢంగా అన్నాడు.

రామం నవ్వాడు "పాపం! అలా అనబోకు వాణ్ణి నేనుగదూ సాగనంపి వచ్చింది. చేతులోగాని జేబులోగాని ఏమీ లేందే!"

రామం మాటలకు దాసు నవ్వాడు. ఘట్టిగా నవ్వాడు "కాల్చిన శవం" లో డిటెక్టివ్ నవ్వినట్టు నవ్వాడు.

రామం కాస్త కోపంగా అన్నాడు "ఏమిట్రా వెనవ నవ్వు?"

"ఒరీ ఎక్కడన్నా హంతకులు వస్తువుల్ని జేబుల్లో, చేతుల్లో పెట్టుకుంటార్రా?" దాసు గంభీరంగా చూశాడు. రామం అదిరిపడ్డాడు.

"హంతకు లెవర్రా?"

"అహా...హంతకులు కాదనుకో. దొంగ...ఎవరైతే నేం?"

"అదే పోనీ వాళ్లే రామం" అన్నాడు.

"ఇంకెవరు గోపాలంగాడే!" సమస్యను సాల్వ్‌చేసిపారేస్తూ అన్నాడు దాసు.

"అయితే పెన్ను వాడే తీశాడంటావ్?"

"అక్షరాలా వాడే తీశాడు. లేకపోతే గదిలో పెన్ను ఎలా పోతుందీ...అక్కడికెవరొస్తారూ?" దాసు మొహంలో క్వశ్చన్‌మార్కు చూపెట్టాడు.

ఎటూ చెప్పలేక రామం ఊరికే నిలబడ్డాడు.

హఠాత్తుగా ముందుకు నడుస్తూ దాసు అన్నాడు. "మీ ఇంటికి పోదాంగా!"

రామం ఆశ్చర్యపోయాడు

"ఎందుకు?"

"నీ పేనా కనిపెట్టే పూచీ నాది. కాస్త నే చెప్పినట్టు చెయ్యి, మాట్లాడకుండా" దాసు మొహం చాలా సీరియస్‌గా వుంది.

రామం మాట్లాడకుండా నడిచాడు

దోవలో పోతున్నంతసేపూ దాసు తాను చదివిన డిటెక్టివ్ నవలలన్నీ వరసగా జ్ఞప్తికి తెచ్చుకుంటూ వాటిల్లోని డిటెక్టివ్‌లు ఎలా ఏ ఆధారాలవల్ల హంతకుల్ని, లేక, చోరుల్ని పట్టుకుంది నెమరువేసుకుంటున్నాడు. ఆ


**తెల్ల వెంట్రుకలుండవు**

(GOVT REGD).

రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము. మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును, కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు.12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

అడుగుజాడల్లోనే తానూ రామం పెన్ను పరిశోధన సాగించాలి. సాధించాలి. ఇందులో విజయం పొందేడో...ఇహ తన స్కూల్లో ఎవరికి ఏ కష్టం గలిగినా, ఏ వస్తువుపోయినా డిటెక్టివ్ దాసూ" అంటూ వస్తారు. తన దగ్గరికి...ఇక సంతోషంతో ఆలోచించలేక పోయాడు. చివరకు రామాన్ని తన అసిస్టెంట్‌గా ఉండేందుకు వప్పిద్దామనుకున్నాడు.

దాసు, రామం ఇంటికి చేరారు. రామం కంటే ముందు మేడ ఎక్కాడు.

"ఎక్కడరా నువ్వు రాసుకుంటూంది?"

"అదో ఆ టేబిల్ దగ్గిరి చాపమీద" రామం చూపించాడు.

"అయితే అన్నీ బాగా వెతికావుకదూ?"

"ఆహా...అంతా వెతికే నీదగ్గరకొచ్చింది."

దాసు మాట్లాడకుండా గదిగుమ్మం దగ్గర నిల్చుని లోపలంతా పరిశీలనగా చూస్తున్నాడు. అంటే పరిశోధన మొదలెట్టాడన్నమాట.

"ఏమిట్రా అలాచూస్తున్నావ్?"

"ఏమీ లేదులే" ఏమి తోచిందో జాగ్రత్తగా దాసు గది కిటికీదగ్గరకు నడిచాడు వంగుని.

"ఏమిట్రా వెధవయాక్షనూ నువ్వూ! ఒంగుతావు లేస్తావు. ఏమిటంటే చెప్పవేం" రామం చిరాగ్గా అన్నాడు.

"అబ్బ గోల చెయ్యకు. నే చెప్పినట్టు చెయ్యమని చెప్పానా?"

దాసు జేబులోంచి భూతద్దం ఒకటి పైకి తీశాడు.

"అదేమిటి మళ్ళీ?" రామం అన్నాడు.

"భూతద్దం" దాసు వంగి నేలమీద పరీక్ష చేస్తూ అన్నాడు.

"నేను సరిగ్గా కనపట్టం లేదా నీకు ఖర్మ"

"ఈ గది చిమ్మలేదూ ఈ గోజూ?" దాసు రామంవేపు చూస్తూ అన్నాడు.

"ఊహు చిమ్మలేదులే. ఏ మొచ్చింది ఇప్పుడు?"

"ఇలారా చెప్తా! చూడు ఈ అడుగుల గుర్తులు నేరుగా కిటికీదాకా వచ్చి మాయమయ్యాయ్"

"అంటే?"

"నీ పెన్ను ఈ కిటికీగుండా పోయిందన్న మాట!"

"అయితే ఈ కాలంలో పేనాలక్కూడా నడకవచ్చు నన్నమాట?" రామం నవ్వాడు.

దాసు చిటపట లాడేడు.

"ఛీ చచ్చు పీనుగా! చెప్పే పాయింట్ కాస్తయినా అర్థంకాదు. గోపాలం దొంగ కాదు!"

"అదేకదా నీతో నే చెప్పింది. మధ్యలో నువ్వేకదూ హంతకుడనీ, దొంగనీ, కొత్త కొత్త మాట లన్నది"

(56-వ పేజీ చూడండి)


# ఇప్పుడు మెక్లీన్సు
## యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును

గొప్పవార్త! మీ పళ్లు ఇంతకుమునుపు కన్న శుభ్రముగాను, తెల్లగాను చేయుటకు మెక్లీన్సులో క్రొత్తపదార్థము చేర్పబడినది. అంతే ఇంకా ఆరోగ్యవంతముగ కూడ చేయబడ్డది. మెక్లీన్సువాడి మీ పళ్లు ఎంత తెల్లబడ్డవో చూచుకొనుడు.

## మెక్లీన్సుతో తెలుపుచేయబడిన పళ్లు
## చాలా ఆరోగ్యవంతమైనవి - దంతక్షయము నుండి సురక్షితము

మీపళ్లను మెక్లీన్సుతో తోముకొండి. మొదట చల్లగాను, ఆనందదాయకమైన సువాసన మీరుచవిచూచెదరు తరువాత మీ పళ్లు ఎంత తెల్లగానున్నవో చూడండి. దీనివల్ల మీ పళ్లు పూర్తిగా శుభ్రపడినవన్న సంగతి తెలుపుడి అవుతుంది.

మీ పళ్లు మీద ఏర్పడు జారుపొరలో "లైపాయిడ్స్" అను పదార్థము ఉంటుంది. ఈ 'లైపాయిడ్స్' ఎప్పటికప్పుడు తీసివేయక పోయిన, దీనిలోని ఆమ్లములు పళ్ల మీద ఉండే ఎనామిల్‌ను తినివేసి క్షీణదశ మొదలుపెట్టించును. "లైపాయిడ్స్‌ను" తప్పక కరిగించివేయాలి, మెక్లీన్సులో ఉండే ప్రత్యేక "లైపాయిడ్-సాల్వెంటు" 'లైపాయిడ్స్'ను బహుసున్నితముగాను... సురక్షితముగాను... శీఘ్రముగాను తొలగించును. అదే పళ్లక్షీణతను అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సు పెరాక్సైడు టూత్‌పేస్టుసే ప్రతి దినము ఉదయము, రాత్రివాడి శుభ్రమైన ఆరోగ్యవంతమైన తెల్లని పళ్లను కలిగియుండండి.




మెక్లీన్సు పళ్లను అతిశుభ్రముగా పరిశుభ్రపరుచును.

MTY 43 TEL

[27 వ పేజీ తరువాయి]

"మొదటలా అనుకున్నాను. గోపాలం సిగరెట్ తాగుతాడుగా, సిగరెట్ పీక లేమయినా ఇక్కడున్నాయేమోనని చూచాను. లేవు. కిటికీ దాకా అడుగుజాడలు కన్పించాయ్. అంటే గోపాలం సహాయంతో ఎవరో అటువేపునుంచి పెన్ను పట్టుకెళ్లారన్న మాట!" దాసు డిటెక్టివ్ వాలి ఫోజు పెట్టి అక్కడుండే కుర్చీలో కూలబడ్డాడు.

"ఈ అడుగుజాడ లేమిటో, వెధవగొడవ నాకర్థం కావటం లేదురా దాసూ" రామం అమాయకంగా అన్నాడు.

"నీకర్థం కాదులే, నే చెప్పినట్టు చెయ్యి, నీ పెన్ను నీకు వస్తుంది" దాసు రామం దగ్గరగా వచ్చి నిలబడి చెవిలో ఏదో చెప్పాడు.

ఇష్టం లేకున్నా రామం తలూపాడు.

"అయితే, సరిగ్గా 4½ గంటలకు ఊరి బయటి తాటి చెట్లదగ్గరికి...సరేనా? అయినా? అయినా ఓ పేపరూ, పెన్సిలూ ఇలాతే, ఆ అడుగు ఔట్‌లైన్ గీచుకుంటాను" కాస్సేపటికల్లా కాగితం మడిచి జేబులో పెట్టుకుంటూ దాసు "మర్చిపోకు" అంటూ సంతోషంగా బయటికి వచ్చాడు.

* * *

సాయంత్రం మూడున్నర కల్లా రెడీ అయినాడు దాసు. పేంటూ, షర్టు టకప్ చేసుకున్నాడు. పేంటు జేబులో తనీమధ్యనే పరిశోధనలకుగాను కొన్న ఆరుగుండ్ల తుపాకి పెట్టుకున్నాడు. షర్టు జేబులో తను రామం ఇంట్లో గీచుకున్న కాలి గుర్తు బొమ్మకాగితం పెట్టుకున్నాడు. ఇక బయల్దేరాడు. దోవలో అంతా మనస్సులో రిహార్సల్ చేసుకున్నాడు. గోపాలం కనపడగానే తానెలా నిల్చోవాల్సిందీ, ఆ తర్వాత ప్రశ్నలు ఎలా వెయ్యాల్సిందీ, అటుపై సకారణంగా నేరాన్ని రుజువు చెయ్యటం, ఆ తర్వాత వాడికి బుద్ధిచెప్పటం, తను గర్వంగా రామం వేపు చూడ్డం...తన ఖ్యాతి...

తాటిచెట్లదగ్గరికి చేరుకున్నాడు దాసు.

4-15 నిముషాలయింది. కొంపదీసి రామం మర్చిపోడుగదా అని భయపడ్డాడు. అబ్బే! అలా చెయ్యడులే అని తనకు తానే మనస్సు సర్దుకున్నాడు.

దూరాన రామం, గోపాలం కన్పించారు.

దాసు తన్నుతానొకమారు చూచుకుని గంభీరంగా నిల్చున్నాడు. రామం, గోపాలం వచ్చారు.

రామం భయం భయంగా దూరంగా నిల్చున్నాడు. గోపాలంతో తగూలాడ్డం ఇష్టంలేక.

దాసు సీరియస్‌గా అన్నాడు:"గోపాలం! ఇలా రా!"

గోపాలం ఆశ్చర్యంగా దగ్గరికి వచ్చాడు.

"ఇదిగో ఈ పేపరుమీది ఔట్ లైన్‌మీద అడుగుపెట్టు" ఆ కాగితం కిందపెట్టాడు దాసు.

"ఎందుకు దాసూ?" అర్థంకాక అడిగాడు గోపాలం.

"నీ కెందుకు చెప్పినట్టు చెయ్యి, లేకపోతే ప్రమాదం" ఓ డిటెక్టివ్ కనబర్చవలసిన కర్కశత్వాన్ని ధ్వనింపచేశానని మనసులో సంతోషపడ్డాడు దాసు.

మొండిగా గోపాలం కదల్లేదు.

దాసుకు ఇక అనుమానం పూర్తిగా దృఢపడింది.

"చూశావూ రామం! నే చెప్పలేదూ. సరే కానీ ఎలా చెప్పకపోతావో నిజం చూస్తాను. నీ చేతనే చెప్పిస్తా" దాసు ఘట్టిగా అరిచాడు. మరుక్షణం అతని పేంటు జేబులోని తుపాకి గోపాలం గుండెమీదుంది.

రామం కొయ్యబారిపోయాడు.

గోపాలం గజ గజ లాడిపోయాడు.

దాసు పకపక నవ్వాడు "నిజం చెప్పు గోపాలం! లేకపోతే లాభంలేదు. నిన్నటి పెన్ను సంగతి చెప్పకపోతే ఇది పేల్తుంది."

గోపాలం గావు కేకపెట్టాడు.

హఠాత్తుగా దాసుచేతులు ఎవరో పట్టుకున్నారు.

ఆశ్చర్యంగా వెనక్కుచూచి నీరుగారిపోయాడు దాసు.

"నడు స్టేషన్‌కు" ఘట్టిగా అన్నారు పోలీసు లిద్దరూ; అందులో ఒకడన్నాడు "ఇందాకట్నుంచీ కనిపెడ్తున్నాం నిన్ను. మేము లేకపోతే అన్యాయంగా వాళ్లిద్దరి ప్రాణాలు తీసేవాడివి కాబోలు పదండి అబ్బాయిలూ! స్టేషన్లో రిపోర్టు ఇద్దురుగాని." దాసును జెబ్బలు పట్టుకులాగారు.

అప్రయత్నంగా రామం అన్నాడు.

"ఇదంతా నిజంకాదండీ...డ్రామా రిహార్సల్స్."

పోలీసులిద్దరూ ఆగారు.

"నిజంగానా?"

"ఆ! "దాసుగొంతు ఎండిపోయి ధ్వనించింది.

"అయ్యో! పొరపాటుపడ్డామన్నమాట. సారీ! ఇలాటి ప్రదేశాల్లో వద్దబ్బాయి రిహార్సల్స్...ఎవరేనా అనుమానపడ్తారు... వెళ్లండి..." రెండవ పోలీసు అన్నాడు దాసు చేతిని వదిలిపెడ్తూ.

ముగ్గురూ కదిలారు. ఛీఛీ నాశనంచేశారు పట్టును. ఆ దెబ్బలో గోపాలంచేత నిజం చెప్పించేవాడు తాను. ఇప్పుడిక చిక్కడు గోపాలం. అంతా తెల్సుకున్నాడు... అయినా ప్రథమప్రయత్నం కాస్తాపాడయిపోయిందిగదా! తీరా సమస్య పరిష్కరించే సమయంలో సైంధవుడిలా అడ్డుపడ్డారు. పోలీసులు. ఛీ. ఛీ... దాసు మెదడు ఆలోచనలో బరువెక్కింది.

అయినా ఇంతదూరం ఎందుకురమ్మంది? పైగా గోపాలందగ్గర పెన్ ఇప్పిస్తాను నీకు అనిచెప్పి పిస్తోలు ఎందుకు తెచ్చాడు దాసు? రామంతల్లో ఇదితప్ప ఇంకేమీ లేదు.

ఇంతాచేసి పెన్ ఏమిటి? ఆ పెన్సిల్‌తో గీచిన బొమ్మఏమిటి ఆపిస్తోలు చూపించి ఎందుకు బెదిరించాడు నన్ను? అని ఆలోచన్లో మునిగి తేలి నడుస్తున్నాడు గోపాలం.

ముగ్గురూ మౌనంగా నడుస్తున్నారు.

చింతతోపుదగ్గిరికి వచ్చారు. చింతచెట్లగుండా నడుస్తున్నారు. ముగ్గురూ మాట్లాడ్డంలేదు. హఠాత్తుగా ముందుపోతున్న దాసు "అబ్బా" అని తలమీద చెయ్యిపెట్టుకు అరిచాడు. మిగతా ఇద్దరూ దాసు వేపు చూచారు భయపడ్తూ...హఠాత్తుగా కిందికి చూచిన రామం దాసు కాళ్ళ దగ్గరి తన పేనా చూచి ఘట్టిగా అరిచాడు "అరె... నా పేనా!"

"ఏమిటీ?" దెబ్బను మరిచిపోయి దాసు కూడా ఆశ్చర్యంగా చూచాడు నిజమే! ఏమీ అర్థంకాక గోపాలం వాళ్లిద్దరి మొహాలూ చూస్తున్నాడు. "పేనా చివర ఇలా కొరికేసుందేం?"

"ఎలావచ్చిందీ?" రామం కళ్లుపెద్దవి చేస్తూ అన్నాడు.

"నా తలమీద పడిందిరా!" దాసు తల పైకెత్తి ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు. ముగ్గురూ తలపైకెత్తారు.

చింతచెట్టు చివరికొమ్మమీదినుంచి జారిపోయిన వస్తువుకోసం పండ్లికిలిస్తూ వాళ్ళ వేపు చూస్తున్న మర్కటరాజం ఒకటి వాళ్ళ కంటపడ్డది. ★




Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.